

జైనథ్ : నంద్‌పూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీటీసీ అరుంధతి



ఆదిలాబాద్‌రూరల్ : ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలో నిలబడిన ఓటర్లు



ఎదులాపురం: పోలింగ్‌కు 100 మీటర్ల దూరంలో పోలీస్ బందోబస్తు

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



ఆదిలాబాద్‌రూరల్ : మావలలో ఓటు వేసిన జడ్పీటీసీ నల్ల వనిత- రాజేశ్వర్



జైనథ్ : బేల మండలం చంద్‌పెల్లిలో జడ్పీటీసీ అక్షిత పవార్



జైనథ్ : బేల మండలం చప్రాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్ మనోహర్



జైనథ్ : బేల మండలం మణియార్‌పూర్‌లో ఎంపీపీ వనిత

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 30 : ఆదిలాబాద్ రూరల్, మావల మండలాల్లో శాసనసభ పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఎదులాపురం : క్యూలైన్‌లో ఓటర్లు

### జైనథ్ మండలంలో 65 శాతం..

జైనథ్, నవంబర్ 30 : జైనథ్ మండలంలో మొత్తం 55 పోలింగ్ కేంద్రాల్లో 65 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న తన స్వగ్రామమైన దీపాయిగూడలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆనంద్‌పూర్‌లో ఎంపీపీ గోవర్ధన్, కూరలో జడ్పీటీసీ తుమ్మల అరుంధతి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు

ఎదులాపురం, నవంబర్ 30 : ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాని ప్రభుత్వం వివిధ సందర్భంగా అవగాహన కల్పిస్తున్నానే ఉంది. ఇందులో భాగంగనే 18 సంవత్సరాలు నిండిన యువతియువకులు తమ మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో వారు ఓటు వేసిన అనంతరం దస్నాపూర్‌లోని బీసీ బాలురా వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఓటు వేసి మీ బాద్యతను నెరవేర్చండి అనే ఫ్లేక్సీ వద్ద సిర గుర్తును చూపిస్తున్న యువతి ప్రీతి, అలాగే దొబికాలనీలో మొదటి సారి తమ ఓటు హక్కును అంకిత వినియోగించుకున్నారు. చదువుల కోసం వివిధ ప్రాంతాలో ఉన్న యువతులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉట్నూర్, సైద్‌పూర్, జిల్లాకేంద్రానికి చెందిన యువతులు రైల్వే ద్వారా వచ్చారు.

### పోలింగ్ కేంద్రాల వద్ద బారులు

ఎదులాపురం, నవంబర్ 30 : ఆదిలాబాద్ 49 వార్డుల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు ప్రశాంత పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఆదిలాబాద్‌లోని కేఆర్కే కాలనీలోని 143, 144, 145, 146, 147, 148 కేంద్రాల వద్ద ఓటర్లు ఉదయం నుంచే బారులు తీరారు. పోలింగ్ కేంద్రాలలోనికి గుర్తింపు కార్డు పరిశీలించి లోనికి అనుమతించారు. అలాగే దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లు ఏర్పాటు చేసి వారితో పాటు సహా సిబ్బందిని నియమించారు. వారిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత జాగ్రత్తగా తిరిగి పంపించారు.

### బేల మండలంలో..

జైనథ్, నవంబర్ 30 : బేల మండలంలో ఉదయం నుంచే ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు. మండలంలో మొత్తం 41 పోలింగ్ కేంద్రాల్లో 30,629 ఓట్లుండగా 65 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. చాంద్‌పెల్లిలో జడ్పీటీసీ అక్షిత పవార్, మణియార్‌పూర్‌లో ఎంపీపీ వనిత ఠాక్రే ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### నార్నూర్, గాదిగూడ మండలాల్లో

నార్నూర్, నవంబర్ 30 : గాదిగూడ మండలంలో 82 శాతం, నార్నూర్ మండలంలో 85శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్లు విజయనందం, జాడి రాజాలింగం తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుండా నార్నూర్ సీఐ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఉట్నూర్ జడ్పీటీసీ రాథోడ్ చారులత తమ స్వగ్రామైన భీంపూర్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.

### ఓటేసేందుకు వచ్చి మృతి



మృతి చెందిన గంగమ్మ

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 30 : పోలింగ్ రోజున విషాదం చోటు చేసుకున్నది. ఆదిలాబాద్ జిల్లాలో ఓటువేసేందుకు వచ్చిన ఓ వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. మావల మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ నంబర్ 140లో గంగమ్మ(78) ఓటు వేసేందుకు వచ్చింది. మధ్యాహ్నం 12:30 గంటలకు ఫిట్స్ రావడంతో అపస్మారక స్థితిలో కిందపడిపోయింది. వెంటనే దవాఖానకు తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.



నార్నూర్ : భీంపూర్ పోలింగ్ కేంద్రంలో మొదటిసారిగా ఓటు వేసేందుకు వచ్చిన యువతులు



ఎదులాపురం: మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు



ఎదులాపురం: వీల్ చైర్‌లో దివ్యాంగుడిని బయటకు తీసుకువస్తున్న ఐసీడీఎస్ శాఖ సిబ్బంది